శ్రీరామచంద్ర మిషన్®
# భారత సమాచార లేఖ
మే 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 3

ప్రియమైన సోదర సోదరీమణులకు,

ప్రణామములు.

దేశం మొత్తం నుండి వస్తున్న రచనలు విరివిగా పెరుగుతున్నాయి. మీ ఆదరణకు, మీరు పాలువంచుకుంటున్నందుకు కృతజ్ఞతలు. దేశం మొత్తంలో ఉన్న అభ్యాసీలు ఈ అనుభవం నుండి ఉపయోగం పొందడం కోసం దానిని అలా కొనసాగించండి. ఈమధ్య సంపాదక వర్గంతో ఒక మీటింగులో మాస్టరుగారు రచనలు ధారాళంగా కొనసాగాలని, చదవ డానికి ఇష్టం కలిగించే విధంగా ఉండాలని, మృదుత్వం లేకుండా కఠినంగా ఉండ రాదని అన్నారు. మీరు ఈ సమాచార లేఖకు రచనలు పంపేటప్పుడు ఈ విష యాలు దృష్టిలో ఉంచుకోవాలని కోరద మైనది.

జులై సంచికకు సమాచారం అందవలసిన ఆఖరు తేది జూన్ 15, 2008 రచనలను కార్యక్రమానికి సంబంధించిన ఫోటోతో బాటు, జోనల్ ఇన్‌ఛార్జి ద్వారా పంపించ వలసినది.

ఇట్లు

సంపాదకవర్గము



## మార్చి నెలలో మాస్టరుగారి పర్యటనలు

### తిరుపూరు ఆశ్రమ ప్రారంభోత్సవము



ఫిబ్రవరి 28వ తేదీన మాస్టరు కొంతకాలం విశ్రాంతి కోసము మరియు డైమండ్ జూబిలీ పార్కులో నిర్మించిన పెద్దదీ, విశాలమైనది అయిన ధ్యానమందిరాన్ని ప్రారంభించడానికి తిరుపూరు వచ్చారు. మార్చి 2, 2008 నాడు ప్రారంభం జరిగింది. అంతా పండుగ వాతావరణం అలుముకొంది. వారు చక్కని మలయాళం పదాలను దొర్లిస్తూ, తమిళంలో ప్రసంగించారు. గాలి ధారాళంగా వీస్తుంది. సువిశాలమై సుమారు 2,500 మంది అభ్యాసీలు కూర్చోవచ్చును. కట్టడం సాధారణ రీతిలో, అవసరం పడితే ఇంకా పెంచుకోవడానికి అనువుగా, దానిని నిర్మించారు.

### మాలంపూఝా వద్ద SMSF రిట్రీట్ సెంటరు

మార్చి 3వ తేదీనాడు మాస్టరుగారు తిరుపూరు నుండి కేరళలోని మాలంపూఝా వద్ద సహజ మార్గ ఆధ్యాత్మిక ఫౌండేషన్ యొక్క రిట్రీట్ సెంటర్‌కు కారులో బయలుదేరారు. అది పాలక్కాడుకు శివారులో ఉంది. తిరుపూరునుండి 95 కి.మీ., కోయం బత్తూరు నుండి 50 కి.మీ.ఉంటుంది. వారు అక్కడ ధ్యానమందిరం కోసం శంకుస్థాపన కావించారు. డార్మిటరీ బ్లాక్‌ను ప్రారంభించారు. అది మమ్మల్నందరినీ ఏదో తెలియని లోకాలకు తీసుకువెళ్ళినట్లయింది.



### కోయంబత్తూరు

మాస్టరుగారి కోయంబత్తూరు సందర్శనం మరొక గొప్ప సత్యాన్ని బయటపెట్టడం లాంటిది. వారు రోడ్డు దారిన వచ్చి, అలసి ఉన్నా, అభ్యాసీ సోదరసోదరీమణులతో ఉండడానికి వారు ఉత్సుకత చూపారు. మాస్టరుగారు బయట గుమికూడి ఉన్న పెద్ద గుంపును కలవడానికి బయటికి వచ్చారు. "ఎటువంటి పరిస్థితిలోనైనా సంతోషంగా ఉండగలమని" వారన్నారు. వారింకా ఇలా అన్నారు, "నన్నెవరో పిలవాలని ఆహ్వానింపబడాలని ఎదురుచూడకుండా, నాకై నేనే వచ్చాను. నేను రెండు కారణాలవల్ల వచ్చాను. ఒకటి : ఇది మీ ఆశ్రమం అని మీరు భావించకూడదని, ఇది నా ఆశ్రమం అని భావిస్తాను. రెండవ కారణం ఏమిటని అభ్యాసీలు పదే పదే అడగడంతో, "నేను రావడానికి గల రెండవ కారణం ఏమిటంటే ఇది మాస్టరుగారి ఆశ్రమం మాత్రమే కాదని, కాని మన ఆశ్రమం అని మీకు బోధించడానికే"నని వారన్నారు.

### బెంగుళూరు



మార్చి 6వ తేదీన, మాస్టరుగారు కోయంబత్తూరునుండి విమానంలో బెంగుళూరు చేరుకున్నారు. ఎనిమిదవ తేదీన నిర్మాణంలో నున్న లాలాజీ నిలయం ధ్యాన సెంటరును తనిఖీ చేశారు. అది 2008 అక్టోబరులో పూర్తి కావలసి ఉంది. పనిలోని పురోగతిని, నిర్మాణంలోని నాణ్యతను చూసి వారు సంతోషించారు.

ఆదివారం రోజున వారు బనశంకరి ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడ సుమారు 2000 మంది అభ్యాసీలు వారిని దర్శించుకోవడానికి వచ్చి ఉన్నారు. ఆశ్రమం క్రిక్కిరిసి ఉంది. అయినప్పటికీ మాస్టరుగారు చాల విశ్రాంతిగా ఉండి, అక్కడి సదుపాయాలకు సమకూర్చిన అభివృద్ధిని చూసి సంతోషించారు. చాలమంది అభ్యాసీలు ఉన్నప్పటికీ వారు తను మెచ్చిన చోటికి కారిడార్‌లో నడిచి వెళ్ళారు. ఆశ్రమంలో అలా విహరిస్తూ వారు చాలమందిని కలిశారు. ఇటువంటి సదవకాశం దొరికినందుకు అభ్యాసీలు కృతజ్ఞతతో ఆనందించారు.

సత్సంగం తరువాత మాస్టరుగారు రెండు వివాహాలు నిర్వర్తించారు. తరువాత వారు మన ఆధ్యాత్మిక పురోగతికి అనుకూలమైన పరిస్థితులు కల్పించుకోవడానికి ఓర్పు, నియంత్రణల అవసరాన్ని వారు ఉద్బోధించారు. తొమ్మిదవ తేదీన CREST లో నిర్వహింపబడిన కర్ణాటక ప్రశిక్షకుల సెమినార్‌లో వారు ప్రసంగించారు. అందులో వారిలా అన్నారు, "మనకు మనం నిజాయితీగా ఎప్పటికి తయారవుతాము? మన సమయాన్ని, మనకు ఉపయోగకరమైన విధంగా ఎప్పుడు ఉపయోగిస్తాం? అంకితభావంతో, నిజాయితీగా, బుద్ధిపూర్వకంగా, మనకు ప్రతిఫలం ముట్టేలాగ పనిచెయ్యాలి. మనం వారికోసం పనిచేస్తున్నామనే పాత అబద్ధాన్ని మరచిపోవాలి. నేను మరల చెబుతున్నాను, ఎవరూ, ఎప్పుడూ వారికోసం పనిచేయలేదు" అన్నారు.

## SMSF రిట్రీట్ సెంటరు, పన్‌షెట్

2008 మార్చి, 14న పూజ్య గురువర్యులు, భారతదేశంలోని 'సహజమార్గ ఆధ్యాత్మిక ఫౌండేషన్' యొక్క రెండవ రిట్రీట్ సెంటరును ప్రారంభించారు. ఇది మహారాష్ట్రలోని పూణె శివారులో గల ఒక చక్కని ఫోటోలాంటి సీనరీ వద్ద నిర్మించబడింది. పన్‌షెట్ డాము వద్ద, ఖడక్ వస్ల చెరువు గట్టుమీద, చుట్టూ కొండలతో అలరారుతుంటుంది. ధ్యానమందిరం, వంటగది, భోజనశాల, డార్మిటరీలు ఇక్కడ ఉన్నాయి. ఈ మధ్యనే ప్రారంభించిన కేరళలోని మాలంపుఴా రిట్రీట్ సెంటరు లాగానే, ఏకాంతాన్ని (రిట్రీట్) కోరుకునే అభ్యాసీల కొరకు ఈ సదుపాయం 2008 ఏప్రియల్ 14వ తేదీ నుండి అందుబాటులో ఉంటుంది.


CREST Retreat Centre, Panshet

## పన్వెల్ ఆశ్రమం, ముంబయి

మార్చి 17వ తేదీన మాస్టరుగారు రోడ్డు మార్గాన పూణె నుండి పన్వెల్‌కు బయలుదేరారు. పద్నాలుగు వందల ప్రేమ హృదయాలు మాస్టరుగారి రాకకోసం అక్కడ ఆత్రుతతో ఎదురుచూస్తున్నాయి. వారి దర్శనంతో అవి సంతోషాతిరేకంతో విచ్చుకున్నాయి. మాస్టరుగారు అందరికి చేయి ఊపుతూ, శుభాభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకాభినందనలు తెలుపుతూ, చిన్నిపిల్లలను తన చేతికర్రతో ముద్దుగా మొడుతూ సాగిన ఆ తీరును కనులార చూసి తీరవలసిందే. ఆశ్రమం చేరిన తరువాతమాస్టరుగారు సత్సంగం నిర్వహించారు. అది చాల లోతైన సిట్టింగు. హాజరైన ప్రతి ఒక్కరూ దాని సాంద్రతను, అయినా సూక్ష్మతరమైన ప్రేమ ప్రసారాన్ని చక్కగ అనుభూతి చెందగలిగారు.


Panvel Ashram - Under the mango trees

మాస్టరుగారు ఆశ్రమం మూలమూలలు సందర్శించారు. ప్రతి గదిలోకి తొంగి చూశారు. వారు మేడపైకివెళ్ళి చుట్టూఉన్న పచ్చదనాన్నిచూసి ఆస్వాదించారు. 18వ తేదీ ఉదయం మాస్టరుగారు సత్సంగం నిర్వహించి, తరువాత హృదయవాణి 2005 (Heart Speaks 2005) మరాఠి అనువాదాన్ని విడుదల చేశారు. ఆ తరువాత మాస్టరుగారు పచ్చికబయలుకు వెళ్ళి ఒక మొక్కను నాటారు. వారు తిరిగి కాటేజి వస్తూ వస్తూ ఒక పందిరి క్రింద కూర్చొని (చెట్టు నీడన), ఇజ్రాయెల్‌నుండి వచ్చిన అభ్యాసీలతో సరదాగా మాట్లాడాను. వారు ఆ దేశాలు సందర్శించినప్పటి తన అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాలను విడమర్చారు. దాదాపు రాత్రి తొమ్మిది గంటలకు, భోజనశాలకు ఆనుకుని ఉన్న హాలులో అభ్యాసీలతో కొంతసేపు గడిపారు.


Panvel Ashram - Meditation Hall

మాస్టరుగారి ముంబయి సందర్శనం, సందర్భవశాన హోలీరోజున జరిగింది. ఆరోజున చెడును, మాలిన్యాలను హోలీ మంటలలో దహించి, తమను పునీతులను చేసిందని నమ్ముతూ దానిచుట్టూ చేరి నాట్యం చేస్తారు. పునఃశక్తి దాయకమైన జీవితానికి ప్రతీకగా హోలీరంగుల పండుగ. అక్కడ రంగులేమీ లేవు కాని ప్రతివారూ, శాంతి, ప్రేమ, సంతోషాల ఛాయలను తమ హృదయాంతరాళాలలో అనుభవించారు.

Master on the banks of the Mandovi, Goa



## గోవా

21వ తేదీన మాస్టరుగారు గోవాకు విమానంలో వెళ్ళారు. అక్కడ వారు మాండవినది ఒడ్డున గల ఒక అభ్యాసి వసతిగృహం (గెస్ట్‌హౌస్)లో విడిది చేశారు. 22వ తేదీన ఉదయం, సాయంత్రం వారు నిర్ణీత స్థలానికి వెళ్ళారు. అక్కడ హుబ్లీ, బెల్గాం, పూణె, ముంబయి, నాసిక్‌వంటి చుట్టుప్రక్కల సెంటర్లనుండి వచ్చిన దాదాపు 400 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

ఆదివారం ఉదయం మాస్టరుగారు సత్సంగం నిర్వహించిన తరువాత చిన్న ప్రసంగం చేశారు. అక్కడ "500 మంది అభ్యాసీలయితేనే మరల వస్తానని వారన్నారు. భార్యభర్తలు కలిసి సినిమాలకు, హనీమూన్‌కు వెళ్ళగల్గు తున్నప్పుడు, భర్త భార్యను, భార్య భర్తను ఇక్కడికెందుకు తీసుకురాలేకపోతు న్నారని" వారన్నారు. "ఇక్కడ ఇది ఆధ్యాత్మిక హనీమూన్. మనం పొందినది ఇతరులకు పంచాలి. లేకపోతే అది మురిగిపోతుంది. ఇవ్వడంలో మాత్రమే జీవితం ఉన్నది. భగవంతుడు ఇవ్వడం కోసమే ఇస్తాడు. దీనిని మీరు గుర్తుంచుకోవాలి" అన్నారు.

23వ తేదీ సాయంత్రం మాస్టరుగారు కాటేజినుండి బయటికి వచ్చి నది ఒడ్డున కూర్చున్నారు. వారి దివ్యపాదాల చెంత దాదాపు 40 మంది అభ్యాసీలు నిశ్శబ్దంగా కూర్చున్నారు. వారు సత్సంగం నిర్వహించి తరువాత వర్షం మొదలవ్వడంతో కాటేజిలోపలికి వెళ్ళారు. 24 ఉదయం, ఆదివారం సత్సంగాలు నిర్వహించే ప్రదేశాన్ని సందర్శించి, అక్కడినుండి ముంబయి మీదుగా, చెన్నై వెళ్ళడానికి గాను వారు విమానాశ్రయానికి వెళ్ళారు.

### లక్నోలో 2008 జూలై 24

పూజ్య గురువర్యుల 81వ వార్షిక జన్మదినోత్సవాలు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో 2008 జూలై 23, 24, 25 తేదీలలో నిర్వహింపబడతాయి.

ఈ ఉత్సవాలకు సంబంధించిన సర్క్యులరు, ఫారాలు, ఇతర వివరాలు ఈ క్రింది మిషను వెబ్‌సైట్‌లో పొంద వచ్చును.

http://www.srcm.org/members/24july2008/index.jsp

అభ్యాసీలు తమ పేర్లను సాధ్యమైనంత త్వరలో, అంటే ముఖ్యంగా 2008 మే, 15వ తేదీలోపు నమోదు చేయించుకోవలసింది.

ఉత్సవ సన్నాహాలలో సహకరించేందుకుగాను వాలంటీర్లు ఉత్సవాలకంటె కనీసం రెండువారాలైనా ముందుగా రావలసి ఉంటుంది. ఉత్సవాలు ముగిసిన తరువాతి పనుల నిమిత్తమై కొంతమంది వాలంటీర్లు ఉత్సవాల తరువాత పదిరోజులు ఉండవలసి ఉంటుంది.

### CREST రిట్రీట్ సెంటర్లు

మాలంపుఝా, పన్‌షెట్‌లలోని రిట్రీట్ సెంటర్లు 2008, ఏప్రియల్ 14వ తేదీనుండి అభ్యాసీలకు అందుబాటులో ఉంటాయి. 3 నుండి 30 రోజుల వరకు ఏకాంతాన్ని (రిట్రీట్‌ను) కోరుకునే అభ్యాసీలు వీటికొరకు దరఖాస్తు చేసుకోవచ్చును.

ఇంకా వివరాలకు దర్శించండి.

http://sahajmarg.org/welcome/retreat/index.html

### క్రొత్త MP3 సి.డి.

"హి, ద హుక్కా అండ్ ఐ – లైట్ ఇన్ ద డార్క్‌నెస్"

ఈ ఎమ్.పి.3 సి.డి.లో 2007 జూలైలో విడుదలైన "హి, ద హుక్కా అండ్ ఐ" యొక్క 18 డి.వి.డి.ల ఆడియో ట్రాక్స్ పొందుపరచబడ్డాయి. ఈ ప్రత్యేక సంచిక కోసం మాస్టరుగారు ఇచ్చిన సందేశాలు ఇవి.




### ఆశ్రమ నిర్వహణ అవగాహన కార్యక్రమం

ఈ కార్యక్రమం యొక్క మొదటి బ్యాచ్ 2008 జూన్ 1 నుండి జూన్ 30 తేదీ వరకు చెన్నైలోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో జరపబడుతుంది. ఒక ఆశ్రమం నిర్వహణలోని వివిధ కోణాలలో ఆంగ్లంలో గట్టి శిక్షణ ఇవ్వబడుతుంది.

**ఈ క్రింద నుదహరించినవారు ఈ శిక్షణకు అర్హులు.**

1. 19 నుండి 50 సంవత్సరాల వయసు మధ్యగల భారతదేశంలోని అభ్యాసీలు.
2. కనీసం ఒక సంవత్సరం నుంచైనా సహజమార్గం అభ్యసిస్తూ ఉండాలి.
3. కనీసం ఒక భండారా / ఉత్సవంకు హాజరై ఉండాలి.
4. సంబంధిత జోన్ / సెంటరు / ప్రశిక్షకుడు / దేశము-ఇన్-ఛార్జి ఇచ్చిన నడత ధృవీకరణ పత్రం (conduct certificate) జతపరచాలి.
5. శిక్షణాకాలంలో ఆర్థికంగా గాని, మరి ఏ ఇతర సహాయాన్ని ఆశించకూడదు (భోజన, వసతి సదుపాయములు ఆశ్రమంలో ఊరకనే కలగజేస్తారు). ఉండడానికి సరిపడ బట్టలు, స్వంత ఖర్చుల నిమిత్తం కొంత పైకం వారు తెచ్చుకోవలసి ఉంటుంది.
6. ఉత్తమమైన క్రమశిక్షణ కలిగి, పూర్తికాలం ఇందులో పాల్గోవడానికి ఉత్సుకత కలిగి ఉండాలి.
7. ముగ్గురు విదేశీ అభ్యాసీలను కూడ ఈ కార్యక్రమంలోనికి తీసుకొంటాము.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులు మనప్పాకంలో గాని, దేశంలోని ఇతర ఆశ్రమాలలో గాని ఆశ్రమ స్టాఫ్‌గా నియామకానికి అర్హులు.

అభ్యాసీలు తమ దరఖాస్తులను సంబంధిత జోనల్ / సెంటర్ / ప్రశిక్షకుడు / దేశము ఇన్-ఛార్జిగారి ద్వారా 2008 మే 10 లోపున చేరేలాగున పంపించాలి. ఎంపికైన అభ్యర్థులు 2008 మే 12వ తేది నాటికి తెలపబడతారు. వారు మనప్పాకం ఆశ్రమంలో 2008 మే 28వ తేదీన హాజరు కావాలి. పూర్తిచేసిన దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు పంపించాలి.

శ్రీ S. ప్రకాష్, ఆశ్రమ మెయింటెనెన్స్ మేనేజరు,
బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, శ్రీరామచంద్ర మిషన్ – వరల్డ్ హెడ్‌క్వార్టర్స్,
మనప్పాకం, చెన్నై – 600 116, భారత్.
ఫోన్ : +91 44 4217 1111
ఇ-మెయిల్ : prakash@seechangeworld.com
దరఖాస్తుఫారాలు పొందడానికి: http://www.srcm.org/members/forms/amop-appform.pdf

### CREST - యువతకు సాధనా కార్యక్రమం

20-30 సంవత్సరాల వయసుగల యువతకు క్రొత్త శిక్షణా కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నది. "యువతకు సాధనా కార్యక్రమం" ఆరు రోజులు CREST లో నివాస కార్యక్రమం (Residential Program). ఈ కార్యక్రమం కూడ సాధన కార్యక్రమంలాంటిదే. అయితే ఇందులో ప్రత్యేకంగా యువతకు సంబంధించిన విషయాలు చర్చింపబడతాయి.

"వాలంటరీ పనిలోని సారాంశము", "సహజమార్గపద్ధతిలో వివాహము", "పనిచేసే చోటికి, ఇంటికి గల సంబంధము", "ఆర్థిక ప్రణాళిక", "కుటుంబ సంక్షేమ ప్రణాళిక / కుటుంబాన్ని కలిగి ఉండడంలోని ప్రాముఖ్యత" ఇవి ఈ కార్యక్రమంలో చర్చించే వాటిని కొన్ని విషయాలు.

సాధనా కార్యక్రమంలో లాగానే ఈ కార్యక్రమంలో ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన, నిరంతర స్మృతి వీటి మీద కూడ చర్చలు జరుగుతాయి.

ఈ శిక్షణా కార్యక్రమాలలోని మొదటి బ్యాచ్ 2008 జూన్, 17 నుండి జూన్ 22 వరకు ఇంగ్లీషులో నిర్వహింపబడతాయి. 20-30 సంవత్సరాల వయో పరిమితి గల అభ్యాసీలందరూ ఇందులో పాల్గోవడానికి అర్హులు.

దరఖాస్తులు http://sahajmarg.org/welcome/crest/index.html నందు లభిస్తాయి. పూర్తిచేసిన దరఖాస్తులు crest.applications@sahajmarg.org అనే ఇ-మెయిల్ ఐ.డి.కి పంపవచ్చును. అనే 'Sadhana Program : Youth' తో పంపించాలి.

## VBSE కార్యక్రమాలు

### రాజస్థాన్

విలువ ఆధారిత ఆధ్యాత్మిక విద్య కార్యక్రమం (VBSE Programme) రాజస్థాన్ రాష్ట్రంలో చక్కగా స్వీకరిస్తున్నారు. సోదరి రాణి మిశ్రా, రాజస్థాన్ జోన్‌కు ఈ కార్యక్రమాల ఇన్-ఛార్జిగా వ్యవహరిస్తూ, 2008 జనవరి 13న కోటలో అభ్యాసీలకూ, మార్చి 20న స్కాలర్స్ అకాడెమీ, సెకండరీ స్కూలు-ఖటీపురా, జైపూర్‌లోనూ వర్క్‌షాపులు నిర్వహించారు. దానికి ఆ స్కూలు డైరెక్టరూ, ప్రిన్సిపాలు హాజరయ్యారు. పాల్గొన్న వారందరూ ఈ కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు.

### మదనపల్లి

మార్చి 1వ తేదీన విశ్వం బి.ఇడి. కాలేజి ఆవరణలో జరిగిన VBSE కార్యక్రమానికి దాదాపు 110 మంది విద్యార్థులు హాజరయ్యారు. సోదరుడు వెంకటరెడ్డి 'విలువల యొక్క అవసరాన్ని' గూర్చి మాట్లాడగా, సోదరుడు బ్రహ్మానందం 'విద్యలో విలువలు పాటించడం' అనే విషయం గురించి మాట్లాడారు. పాల్గొన్నవారు వేసిన ప్రశ్నలకు సో॥ బ్రహ్మానందం వివరణలను ఇచ్చారు.

### అనంతపూర్

మార్చి నెలలో సోదరి గాయత్రి మార్గదర్శకత్వంలో VBSE టీము స్థానిక పాఠశాలలను సందర్శించి విలువల ఆధారిత పద్ధతిని, దాని ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలల నిర్వాహకులు VBSE సిలబస్‌ను తమ పాఠశాలలో అమలు చేయడానికి సుముఖతను వ్యక్తం చేశారు.

## ఒత్తిడి నిర్వహణపై ప్రసంగం

### IFFCO కలోల్, గుజరాత్

మార్చి 19వ తేదీన IFFCO (Technocrat Forum of Indian Farmers Fertilisers Co-operative Ltd) కలోల్ ఆవరణలో గల శిక్షణా సెంటర్ ఆడిటోరియంలో "Stress Management" మీద సో॥ సి. రాజగోపాలన్ ప్రసంగించారు.

జాయింట్ GM, DGM లు అందరితోబాటు సుమారు వందమంది ఉద్యోగులు దీనికి హాజరయ్యారు. వారినుండి చక్కని స్పందన వచ్చింది. చాలామంది సహజమార్గ ధ్యానపద్ధతిని ప్రారంభించడానికి ఉత్సాహాన్ని చూపారు.



## ధ్యానం ద్వారా ఒత్తిడి పోగొట్టుకోవడం

### పోలీసు అకాడెమీ, మైసూరు

కర్ణాటక పోలీసు అకాడెమీ, మైసూరు నందు, బెంగుళూరు అభ్యాసీ సో॥ భాస్కరరావు 'De-stressing through Meditation' అనే అంశంపై ప్రసంగించారు. ఈ అకాడెమీలో పునశ్చరణ కోర్సుకు హాజరైన కర్ణాటక పోలీసులకు ఇది చెప్పడం జరిగింది.

బాహ్య ప్రపంచ ఒత్తిడితో కూడిన జీవితం, పనిలో ఒత్తిడి, మానవుడు ఎదుర్కొంటున్న వివిధ వ్యతిరేక ఫలితాలు మొదలైన వాటిని, సో॥ భాస్కరరావు చక్కగ తయారుచేసుకొన్న తన పరిణతి చెందిన ప్రసంగంలో, అంతరంగ ప్రశాంతతను, నిర్మలత్వాన్ని ధ్యానం ద్వారా ఎలా సాధించగలమో అనే దానికి అనుసంధించి చెప్పగలిగారు. వారు 'ఒత్తిడి', 'మనసు', 'లక్ష్యం', 'కడపటి లక్ష్యం' అనే వాటిమీద చక్కగా చెప్పారు. కార్యక్రమం మొత్తం సీనియర్ పోలీసు ఆఫీసర్లతో చర్చా కార్యక్రమంలా సాగింది. ఆఖరున ప్రశ్నోత్తరాలతో అది ముగిసింది.



## జీవిత బీమా సంస్థ, జైపూర్

### జైపూర్

మానవ వనరుల వికాసము (HRD) కార్యక్రమంలో భాగంగా భారతీయ జీవిత బీమా సంస్థ, జైపూర్, ధ్యానము, ఒత్తిడి నిర్వహణ అనే విషయాలపై ఒక ప్రజంటేషనును ఇవ్వవలసిందిగా మన మిషనును కోరింది. వారి రెండు రోజుల కార్యక్రమంలో మొట్టమొదటి 90 నిముషాల సెషనును మనలను తీసుకొమ్మన్నారు. ధ్యానం అంటే ఏమిటి, ధ్యానం వలన ఫలితాలు, సహజమార్గం ఏమి అందిస్తుంది, సహజమార్గ ధ్యానం ఎలా మొదలుపెట్టాలి అనే విషయాలపై ఆధారపడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సో॥ సంజీవ్ సింగ్ వివిధ బ్యాచ్‌ల జైపూర్ LIC ఉద్యోగులకు నిర్వహించారు. గత మూడు నెలలుగా అటువంటి 14 బ్యాచ్‌లు నిర్వహించారు. అన్ని బ్యాచ్‌ల లోను పాల్గొన్న వారిని ఉన్నతంగా చలింపచేసింది. వారు ఈ ధ్యాన పద్ధతిని ప్రారంభించడానికి అంగీకరించారు.



## డామన్‌లోని వల్సాద్ వద్ద భూమి రిజిస్ట్రేషను

### ఫిబ్రవరి 25

మిషను, సెక్రటరీ సో॥ వాజ్‌పాయి ఆశ్రమ భూమిని పరిశీలించారు. అక్కడ భవిష్యత్తులో సమకూర్చుకొనే సదుపాయాల గురించి వారికి వివరించారు. వల్సాద్, వాపి, జేర్‌గాం, నవ్‌సారి, బర్డోలీలనుండి వచ్చిన దాదాపు వంద మంది అభ్యాసీలు సత్సంగంలో పాల్గొన్నారు. పూజ్య గురుదేవుల సూక్ష్మ సముఖం ఆ ప్రాంతం అంతా పరుచుకొన్నదా అన్నట్లుగా చక్కని ప్రశాంతత ఆవరించి బలాన్ని, సారాన్ని సమకూర్చిపెట్టింది.

సో॥ సురేష్, శ్రీ వాజ్‌పాయి, డా॥ సురేంద్ర అగర్వాల్ (సబ్ జోనల్ కో-ఆర్డినేటర్)లు ఆహ్లాదకరం, ఆనందకర వాతావరణంలో ప్రసంగించారు. సో॥ హితేష్ (CIC) ముగింపు ప్రసంగం చేశారు. తరువాత వల్సాద్ ఆశ్రమ భూమి రిజిస్ట్రేషన్ జరిగింది.

### ఏప్రిల్ 6

గ్రామ ముఖియా, తలాటి, స్థానిక MLA, ఇంకా ఇతర పెద్దలను, 100 మంది గ్రామస్థులను ఓపెన్‌హౌస్‌కు ఆహ్వానించారు. వల్సాద్ ఆశ్రమ భూమి వద్ద వల్సాద్, వాపి, జేర్‌గాం, ఉమర్‌గాం నుండి వచ్చిన 150 మంది అభ్యాసీలు కూడ అక్కడ సత్సంగానికి హాజరయ్యారు.

ఒకటిన్నర ఎకరాల భూమిని దివ్యమైన, ఆధ్యాత్మిక కార్యం కోసం కొనడాన్ని సుసంపన్నం చేసిన ఆ భూమిదారులను శాలువతో సత్కరించారు. మేము మత మార్పిడులు చేసేవాళ్ళ కాని, లేదా మేము ప్రత్యేకంగా ఒక మతానికి, కులం, జాతికి సంబంధించిన వాళ్ళం కామని వివరించాము.

ఉన్నతమైన మానవ లక్షణాలతో, ఉన్నతమైన మానవులను తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్న సహజమార్గ సాధన గురించి తెలుసుకున్న గ్రామస్థులు చాల సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆధ్యాత్మిక సారము, మతం యొక్క సారము తెలియపరిచారు. దాదాపు 300 మంది అక్కడే మధ్యాహ్న భోజనాలు ఆరగించారు.

చాలమంది గ్రామస్థులు సాధనను ప్రారంభించడానికి ఉత్సాహాన్ని చూపారు. అది వల్సాద్ ఆశ్రమ ఆస్తిని వృద్ధి పొందించడానికి, చక్కగ ఉపయోగించి, కాపాడుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది.

– సురేష్ రాజగోపాలన్, అహ్మదాబాద్



## పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల పాత్ర

### ఇండోర్ సెంటర్

పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రుల పాత్ర అనే దానిపై పూజ్య మాస్టరుగారు సూచించిన మార్గంలో అభ్యాసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఫిబ్రవరి 24వ తేదీన ఇండోర్‌లో ఒక పూట వర్క్‌షాపు నిర్వహింపబడింది. పూజ్య లాలాజీ, పూజ్య బాబూజీ, మన మాస్టరుగార్ల సాహిత్యంలోని తల్లిదండ్రుల పాత్రకు సంబంధించిన భాగాలను ప్రత్యేకంగా చదవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సోదరి యామిని కర్మార్కర్, సోదరుడు రాజేష్ రావేర్కర్లు సంధానకర్తలుగా వ్యవహరించారు. ఈ వర్క్‌షాపు మూడు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బాంధవ్యం గురించి వివిధ విషయాలను గ్రూపులుగా ఏర్పడి చర్చించారు. తరువాతది అభ్యర్థులు, సంధానకర్తల మధ్య చర్చగా జరిగింది. మూడవ భాగంగా జోనల్-ఇన్-ఛార్జి సో॥ వికల్ప్ ముంద్రా, మరియు MP సో॥ నిర్మల్ దగ్గిగార్ల ముగింపు వ్యాఖ్యానాలతో గడిచింది.

ఈ విషయంలో మాస్టరుగారి బోధనలను ఆచరణలో అమలుపరచడం మనం సాధనను సక్రమంగా చేస్తూ మన నడవడిలో మార్పు తీసుకురావడానికి మనః పూర్వకంగా, నిష్కపటంగా ప్రయత్నించడం, మన పిల్లలమీద పనిచేస్తాయని, మంచి వాస్తవ ఫలితాలనందించడమే ఈ చర్చల యొక్క ప్రధాన లక్ష్యం.

– రాజేష్ రావేర్కర్, యామిని కర్మార్కర్



"సంసారంలో అన్యోన్యత, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియడానికి పిల్లలు అద్భుతమైన ప్రతినిధులు. మన జీవితం సంతోషంగా గడవడానికి అవసర మైన కాంతి, నవ్వులు పిల్లలే తీసుకువస్తారు. వాళ్ళు జన్మించిన కుటుంబంలోనే కాక, మొత్తం మానవజాతి యొక్క భవిష్యత్ పురోగమనం, అభివృద్ధికొరకు పిల్లలే ప్రాతినిధ్యం వహిస్తారు. కనుక మానవజాతి భవిష్యత్తును మలచడంలో మనం స్పష్టమైన విధంగా పాలుపంచుకుంటాము.

– పి. రాజగోపాలాచారి

(నా స్మృతిపథంలో, చాప్టర్ "కృష్ణ", సంచిక-2 నుండి)



## ఇండోర్ సెంటరులో క్రొత్త అభ్యాసీలకు కార్యక్రమం

"గొర్రెలకాపరి ధ్యాస అంతా తప్పిపోయిన దానిమీదే ఉంటుంది. అంతేకాని ఇంటికి చేరిన వంద గొర్రెలమీద కాదు. కనుక ప్రేమ తప్పిపోయిన వాని గురించే బాధిస్తుంది."

- చారీజీ

(సహజమార్గ సిద్ధాంతాలు - సంపుటి 6)



ఇండోర్ సెంటరులో గమనించిందేమిటంటే ఈ పద్ధతిలో చాలమంది చేరు తున్నారు. కాని కొంతకాలం తరువాత చాలమంది మానివేస్తున్నారు. కారణాలు వివిధ రకాలు. ఇలా మధ్యలో మానివేసే వారి సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వర్తించారు.

మిషనులో జనవరి 2007 తరువాత చేరిన క్రొత్త అభ్యాసి సోదర సోదరీమణుల కోసం 2008 మార్చి, 23వ తేదీన "సాధన పునశ్చరణ కార్యక్రమా"న్ని నిర్వర్తించారు.

సుమారు 50 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఒక చక్కని అనుకూలమైన, సుహృద్భావ వాతావరణంలో ఈ వర్క్‌షాపును నడిపారు. సో॥ అవినాష్ కర్మార్కర్ (CIC) ఇండోర్, సో॥ నిర్మల్ దగ్ధి సాధన గురించి సంపూర్ణమైన పరిచయాన్ని అందించారు. సహజమార్గ సాధన యొక్క వివిధ అంశాలను విశదంగా వివరించి, దాని సరళతను క్రమం తప్పక ఆచరించవలసిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. ప్రజంటేషనును ఉపయోగించి ఈ విషయాలను విశదపరచడం వలన ఈ కార్యక్రమం ఆకర్షణీయంగా ప్రాణం పోసుకుంది. చివరిగా ప్రశ్న, జవాబుల పర్వాన్ని డా॥ పి.సి. శర్మ నిర్వహించారు.

– రాజేష్ రావేర్కర్ / యామిని కర్మార్కర్

Youth Workshop, Coimbatore



## అభ్యాసి శిక్షణా కార్యక్రమం

### జోర్హాట్ సెంటరు

ఏప్రియల్ 6వ తేదీన జోర్హాట్ సెంటర్‌లో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జోర్హాట్, నజీరా, శివ్‌సాగర్, దిపు సెంటర్ల నుండి 48 మంది అభ్యాసీలు హాజరయ్యారు. అభ్యాసీలు కాక, జోర్హాట్ ఇంజనీరింగ్ కాలేజిలో చదువుతున్న నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు, కొంతమంది బంధువులు, స్నేహితులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సత్సంగంతో ఈ కార్యక్రమం మొదలైంది.

సో॥ అశోక్ సేన్ గుప్తా, ఔహతి సెంటర్) ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్లైడ్‌షో ద్వారా మాస్టరు, మిషను, పద్ధతి అనే విషయాలను ఆయన వివరించారు. ఉదయం ధ్యానం, సాయంత్రం నిర్మలీకరణ, రాత్రి ప్రార్థనా ధ్యానము, సత్సంగం, వ్యక్తిగత సిట్టింగులు, మాస్టరు ఎడల ప్రేమ, సమర్పణ అనే ప్రధానమైన ఆరు విషయాలతో సాధనవైపు ఏ విధంగా పురోగమించాలనే దానిమీద ఎక్కువ ధ్యాస ఉంచారు.

పై వాటిలో ఏ ఒకటి తప్పినా సరియైన పురోభివృద్ధి పొందలేమన్న విషయాన్ని నొక్కి చెప్పారు. ప్రజంటేషను తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమం దాదాపు గంటసేపు జరిగింది. సాయంత్రం 4-30 ని॥లకు గ్రూపు ధ్యానంతో కార్యక్రమంతో ముగిసింది.



## యువతకు వర్క్‌షాపు

### కోయంబత్తూరు, 2008 జనవరి 25, 26, 27 తేదీలు

'భవిష్యత్తు లోపల ఉన్నది' అన్న దానిపై యువతకు రెండు రోజుల వర్క్ షాపును కోయంబత్తూరు ఆశ్రమంలో నిర్వహించారు. కోయంబత్తూరు, ఊటి, పొల్లాచి, చెన్నైల నుండి 35 మంది అభ్యాసీలు ఇందులో పాల్గొన్నారు. మాస్టరుగారే స్వయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా, ఒక సూక్ష్మతరమైన ప్రశాంత, సంతోషకరమైన వాతావరణ అలముకొన్నది.

'దర్శనము, దర్శనము-చూచే విధానము, మార్పు' వంటి విషయాలపై వివిధ రకాలుగా, అంటే గ్రూపు చర్చలు, క్విజ్, ప్రశ్నలు-వివరణలు, 'హి, ద హుక్కా అండ్ ఐ' వీడియో టేపులు చూపడం వంటి పద్ధతులలో చక్కగా వివరించడం జరిగింది.

"భవిష్యత్తును దైవం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం మలచుకోడం కోసం మనం ఇప్పుడు ఏదో ఒకటి చెయ్యాలి" అనే సందేశాన్ని, దానిని "ఇప్పుడే, ఇక్కడే" చెయ్యాలి అనే సందేశాన్ని హృదయాలకు హత్తుకునేలాగ చెప్పడం జరిగింది. శ్రోతలు మొత్తం చేష్టలుడిగి ఉండిపోయారు. కార్యక్రమం యొక్క ఫలితాన్ని విశేషంగా సాధించగలిగారు.

– సో॥ జి. కృష్ణమూర్తి, కోయంబత్తూరు

## మాండలిక కలయిక

### మధుగిరి సెంటరు

మధుగిరి తూంకూర్ జిల్లాలోని ఒక తాలూకా. అది బెంగుళూరు నుండి 105కి.మీ. దూరంలో ఉంది. 20 మంది అభ్యాసీలతో ఈ సెంటరు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది. బెంగుళూరునుండి ప్రశిక్షకులు రెండు వారాలకొకసారి ఇక్కడికి వారాంతంలో వస్తుంటారు.

మార్చి నెలలో 23వ తేదీన ఇక్కడ పూర్తిరోజు కార్యక్రమం నిర్వర్తించారు. దానికి చుట్టుప్రక్కల సెంటర్ల నుండి అభ్యాసీలు వచ్చారు. అభ్యాసీ వికాసంలో మాస్టరుగారి పాత్ర, భండారాలకు హాజరు కావడంలో గల ప్రాశస్త్యాన్ని గురించి, అభ్యాసీలు చర్చించుకోవడానికి, ఈ విషయాలలో అవగాహన పెంచుకోవడానికి ఈ కార్యక్రమం ముఖ్యంగా ఉద్దేశింపబడింది.

తూంకూరు, తిప్తూరు, గౌరిబిదనూరు, మధుగిరి, బెంగుళూరులనుండి దాదాపు 60మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అభ్యాసీ జీవితాలలో అహంకారపు పొరలు పెరగకుండగ కాపాడుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు పనిచేస్తాయని ప్రత్యేకంగా చెప్పారు. అభ్యాసీలు తమతమ సెంటర్లనుండి మాస్టరుగారి దర్శనార్థం వెళ్తుండమని, అది మాస్టరుగారితో అంతఃచేతన సంబంధం ఏర్పడడానికి దోహదపడుతుందని వివరించారు.

అభ్యాసీలు సహజమార్గంలో వారివారి అనుభవాలను పంచుకున్నారు. అభ్యాసీ హృదయాలు విప్పారి, వారిలో సోదరభావం, ఏకత్వం భావం పెంపొందించడంలో ఈ కార్యక్రమం సఫలీకృతమైంది.

అలాగే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వర్తించారు. మధుగిరి సెంటరువారు 25మంది హాజరయ్యారు. వారిలో చాలమంది అభ్యాసీల భార్యలు, భర్తలు, వారి కుటుంబసభ్యులు ఉన్నారు. సో॥ డా॥ కృష్ణమూర్తి, సో॥ అమర్‌నాథ్‌గార్లు ఈ ఓపెన్‌హౌస్‌ను నిర్వహించి, ఆహ్వానితుల ప్రశ్నలకు సమాధానాలు





## ఫేకల్టీ అభివృద్ధి కార్యక్రమం



ఈ కార్యక్రమం SMRTI తలపెట్టిన క్రొత్త కార్యక్రమం. అభ్యాసీలను ప్రజలలో సహజమార్గం గురించి ఎలా మాట్లాడాలనే విషయం తెలియపరచి వారిని సన్నద్ధపరచడం దీని ముఖ్యోద్దేశము.

ప్రారంభ కార్యక్రమానికి 20 మంది అభ్యాసీలను, ప్రశిక్షకులను ఎంపిక చేశారు. భాష ఆధారంగా (ఇంగ్లీషు, తమిళం) రెండు గ్రూపులుగా విభజించి, వారాంతాలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రూపు రెండు వారాలకొకసారి కలుస్తాయి. ప్రతి సభ్యుని రెండు విషయాలమీద, ప్రతి విషయం మీద పది నిమిషాలసేపు మాట్లాడమంటారు. చెప్పవలసిన విషయం ముందుగానే నిర్ణయించి, చక్కగ తయారై వచ్చి చెప్పేలాగ సమయం ఇస్తారు. సంధానకర్త (కో-ఆర్డినేటరు) ఆఖరున చెప్పిన విషయాలు, సభ్యులు తమ ప్రసంగాలను ఎలా అభివృద్ధి పరచుకోవాలో, తెలియపరుస్తాయి. శ్రోతలను అర్థం చేసుకోవడం, ఔచిత్యాన్ని నిర్ణయించడం, విషయం యొక్క సరియైన గంభీరత, తప్పులు లేకుండా విషయాన్ని చెప్పగలగడం, సరియైన రీతిలో విశదపరచడం, సంస్కృతపదాలు వాడడం, హృదయంనుండి మాట్లాడడం, మాట్లాడడంలోని తొందరతనం, యాస, వాక్చాతుర్యము, సమయపాలన – ఇటువంటివి అభ్యర్థుల దృష్టికి తేవడం జరుగుతుంది.

మొదటగా ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన వంటి మూల విషయాలతో ప్రారంభించారు. తరువాత ప్రేమ, విశ్వాసము, సమర్పణ వంటి విషయాలలోనికి పురోగమిస్తారు. "సహజమార్గం సరళమైనది, కాని సులువైంది కాదు" వంటి విషయాలు అభ్యాసీల అంతర్మథనాన్ని కోరతాయి. సహజమార్గాన్ని ప్రజలకు ఎలా పరిచయం చేస్తూ ప్రసంగించాలో విశేషించి చెప్పడం జరిగింది.

కార్యక్రమం కొనసాగేకొద్దీ, అభివృద్ధి కొట్టొచ్చినట్లు కనపడసాగింది. అభ్యర్థులు మాట్లాడడంలో సాంత్వన పొందారు. మొదట్లో తత్తరపాటు అనుభవించిన వారిలో ఇప్పుడు అదిపోయింది. అభ్యర్థులు తమ సామర్థ్యానికి పదునుపెట్టుకొని, వక్తలుగా పరిణతి చెందుతుండగా, వారికి అభ్యాసీల ముందు, అలాగే ప్రజలముందు ప్రసంగించడానికి అవకాశాలు ఇవ్వబడుతున్నాయి.

మొదటిగా తీసుకున్న ఈ కొన్ని అడుగులూ పురోగమన సూచనలను, దానిపట్ల అభిమానాన్ని పెంచాయి. ఇతర సెంటర్లలో ఇది అతి సులువుగా ప్రతిఫలింపచేయవచ్చునని, ముందుకు వెళ్ళేకొలది ఈ మార్గం ఎంతో సుగమమయి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

-శ్రీరామ్ రాఘవేంద్రన్

SRCM

భారత సమాచార లేఖ

మే 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 3

# Centres of Light

## కేరళ జోనల్ ఆశ్రమం, అలువ



అలువ జోనల్ ఆశ్రమం కేరళలో మిషను మొట్టమొదటి ఆశ్రమం. దీనిని మాస్టరుగారు 2001, ఫిబ్రవరి 25న ప్రారంభించారు. ఆ సందర్భంలో మాస్టరుగారు "కేరళ వారినందరిని లేపండి" అని పిలుపునిచ్చారు. అభ్యాసి జీవితంలో మూడు "M" లు (మాస్టరు, మిషను, మెథడ్ (పద్ధతి)) చాల ప్రధానమైనవి అని గట్టిగ చెప్పారు. అది ఒక అద్భుతమైన ఉత్సవము. దాదాపు కేరళలోని అభ్యాసీలందరూ, ఇంకా చుట్టుప్రక్కల రాష్ట్రాలనుండి దానికి హాజరయ్యారు. నిజానికి అది కేరళ గడ్డమీద మిషనుకు బలాన్ని చేకూర్చింది.

ఈ ఆశ్రమం కట్టాలనే ఉద్దేశ్యము 1995లో వచ్చింది. స్థలాన్ని ఎంపికచేసి, మాస్టరుగారి అనుమతిని పొంది, కొంతమంది అభ్యాసీలు భూమిని కొన్నారు. తరువాత 55 సెంట్లు భూమిని, రోడ్లు మినహా, మిషనుకు డొనేషన్‌గా ఇచ్చారు. అటు తరువాత ఎదురుగా ఉన్న దానిని కూడ మిషను కొన్నది. ప్రస్తుతము 14 మంది అభ్యాసీలు ఈ ఆవరణలో ప్లాట్లు కలిగి ఉన్నారు. అందులో చాలమంది ఇండ్లు కట్టుకున్నారు. దీనిని ఇప్పుడు "సహజ గ్రామము" అని పిలుస్తున్నారు.



5600 చ॥ అడుగుల విస్తీర్ణం గల ధ్యానమందిరము 1-17 ఎకరాల భూమిలో ఉన్నది. అది 1400 మంది అభ్యాసీలకు సరిపోతుంది. ఇక్కడ ఉన్న డార్మిటరీలో, ఉత్సవాల సమయంలో తొంభైమంది అభ్యాసీలు నిద్ర పోవచ్చును. ధ్యానమందిరం చుట్టుప్రక్కల ఉన్న స్థలంలో టెంట్లు వేస్తే 3000 మంది అభ్యాసీలకు సరిపోతుంది. మాస్టరుగారి కాటేజి ధ్యానమందిరానికి ఆనుకుని ఉన్నది. అన్ని సదుపాయాలు గల వంటశాల, ధ్యానమందిరానికి దగ్గరలో ఉన్నది. 1000 చ॥ అడుగుల భోజనశాల కూడ ఉన్నది. సోదరులకు, సోదరీమణులకు విడివిడిగా మరుగుదొడ్లు, స్నానశాలలు ఉన్నాయి.



చక్కగ సంరక్షింపబడుతున్న సుందరమైన పూదోట ఉన్నది. సత్సంగం సమయంలో పిల్లల కోసమని ఒక చిన్న ఆటస్థలం నిర్మించబడింది. ఆశ్రమానికి ఒక మంచి లైబ్రరీ కూడ ఉన్నది. అందులో హిందీ, ఇంగ్లీషు, తమిళము, మలయాళము పుస్తకాలు ఉన్నాయి. అభ్యాసీలు వాటిని చక్కగా ఉపయోగించుకొంటున్నారు.

కేరళజోన్ యొక్క ఉత్సవాలు ఎన్నో ఇక్కడ నిర్వహింపబడ్డాయి. రాబోవు ఏప్రియల్ 30న జరగబోవు బాబూజీ మహరాజ్‌గారి పుట్టినరోజు ఉత్సవాలు అలువ ఆశ్రమంలో జరుగుతాయి. కేరళలోని అన్ని ప్రాంతాలనుండి అభ్యాసీలు ఇందులో పాల్గొంటారు.

ఈ ఆశ్రమం కడుంగల్లూరు గ్రామంలో ఉన్నది. అది అలువ రైల్వేస్టేషను నుండి 5 కి.మీటర్లు, జాతీయ రహదారి 47 నుండి 3 కి.మీటర్లు, కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 11 కి.మీటర్లు దూరంలోను అలరారుతోంది.

To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp
For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This message may be edited for content and is intended exclusively for the members of SRCM.